# పసిబిడ్డ హృదయాన్ని కలిగి ఉండండి

నూతన సంవత్సర సందేశం – 2026

పూజ్య బాబూజీ 'విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్' ప్రేరణతో



దాజీ

# పసిబిడ్డ హృదయాన్ని కలిగి ఉండండి

నూతన సంవత్సర సందేశం – 2026

పూజ్య బాబూజీ ‘విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్’ ప్రేరణతో



उलझनों में खोया जहाँ है, मासूम सा हो जा तू
रूह का तख़्त यही दिल है जानम, सादगी में खो जा तू

*గందరగోళంగా ఉన్నప్పుడు, నీవు అమాయకునిగా మారిపో*
*ప్రియతమా, ఈ హృదయమే పరమాత్మకు సింహాసనం;*
*ఆ సరళత్వంలో నిన్ను నువ్వు మరచిపో*

ప్రియమైన సోదర సోదరీమణులారా,

మనం 2026కి దగ్గరవుతున్నందున, మీరు కాసేపు ఆగి, మాస్టర్లు మనకు ఎప్పుడూ చెబుతుండిన విషయం గురించి ఆలోచించమని నేను కోరుకుంటున్నాను: పసిబిడ్డ హృదయాన్ని కలిగి ఉండండి. ఈ ఒక్క సరళమైన మార్గదర్శక సూత్రం ఆధ్యాత్మిక జీవితం మొత్తానికి కీలకమైనది. అయితే ఇది మునుపెన్నటికన్నా ఇప్పుడు ఎలా ముఖ్యమైనది, మన దేశ అత్యున్నత ఆదర్శానికి ఇది ఎలా కీలకమైనది అనే విషయాన్ని నన్ను మీతో పంచుకోనివ్వండి.

ఈ ప్రపంచం అంతా ఒకే కుటుంబం, లేదా *వసుధైవ కుటుంబకం*. ఇది భారతదేశం, మన భరతమాత నుండి వచ్చిన ప్రాచీన సందేశం. ఈ మాటలు అనడానికి మనం గర్వపడతాం. దేశాలు అన్నీ ఒకచోట కలిసినప్పుడు మనం ఈ పదాలను ఉపయోగిస్తాం. అయితే ఇక్కడ ఒక ప్రశ్న మనల్ని ఆపుతుంది: ఈ దృక్పథం మన స్వంత ఇళ్లలోనే సాకారమవకపోతే, ప్రపంచంలో ఎప్పటికైనా ఇది సాకారమవుతుందా?

మీ స్వంత కుటుంబం గురించి ఆలోచించండి. మీరు ముగ్గురు, నలుగురు లేదా అంతకంటే ఎక్కువమంది ఉండవచ్చు. ఈ చిన్న వృత్తంలో మీరు ఎవరిని ఎక్కువగా ఇష్టపడుతున్నారనేది మీరు లెక్కలేసుకుంటారా? మరొక వ్యక్తి ఎలా ప్రవర్తించాడు లేదా ఎందులో విఫలమయ్యాడు అన్న ఖాతా పద్దులను మీరు మీ హృదయంలో ఉంచుకుంటారా? "ఆమె 2019లో నాతో ఈ మాట అన్నది." "నేను చేసిన త్యాగానికి అతను ఎప్పుడూ విలువ ఇవ్వలేదు." "నేను చేసే పనిని వారు ఎప్పటికీ అభినందించరు." ఇవి మనం ఉంచుకునే ఖాతాలు, కొన్నిసార్లు ఇవి మనకు తెలియకుండానే ఉంటాయి. ఈ ఖాతాలు ఉన్నంత కాలం, *వసుధైవ కుటుంబకం* అనేది కేవలం ఒక అందమైన వాక్యం మాత్రమే.

ఇప్పుడు పసిపిల్లలను చూడండి. పిల్లల హృదయం పరిపూర్ణంగా ఉంటుంది. వారు నీటిలో ఆడేటప్పుడు, హైడ్రోజన్, ఆక్సిజన్ గురించి ఆలోచించరు; వారు కేవలం నీళ్లను చిమ్ముతారు అంతే. ప్రేమించేటప్పుడు ఎలాంటి షరతులు ఉండవు, హద్దులు ఉండవు, బాధించే గతం తాలూకు జ్ఞాపకాలు ఉండవు. "నువ్వు నా అంచనాలను అందుకుంటేనే నేను నిన్ను ప్రేమిస్తాను" అని ఏ పిల్లవాడూ అనడు. పిల్లలకు నిన్నటి గాయాలు గుర్తుండవు. అలాంటి హృదయమే ఇబ్బందుల నుండి రక్షింపబడి, జీవితంలోని కష్టాల నుండి సురక్షితంగా ఉంటుంది. కుటుంబం చిన్నదైనా లేదా ప్రపంచం మొత్తాన్ని ఆవరించినదైనా, ఒక కుటుంబాన్ని అసలైనదిగా చేయగలిగేది ఇలాంటి హృదయం మాత్రమే.

## ఆత్మ యొక్క సింహాసనం

ఆత్మ నివసించే ప్రదేశం హృదయం అనీ, పరతత్వాన్ని అన్వేషించే జీవి యొక్క సారం అదేననీ మాస్టర్లు మనకు గుర్తుచేస్తారు. ఈ స్థాయి మాత్రమే ముఖ్యమైనది. అంతేగాని

మనం సాధించినది కాదు, మనం ఎంత ఆధ్యాత్మికంగా కనిపిస్తున్నామన్నది కాదు, మనం ఎన్ని సంవత్సరాలు ఈ మార్గంలో నడిచామన్నది కాదు. మన హృదయాలు ఎంత స్వచ్ఛంగా, సరళంగా, పసిపిల్లల్లా ఉన్నాయన్నదే ముఖ్యం.

నేర్పించకుండా పిల్లలు తెలుసుకునేది ఏమిటి?

సాధారణమైనవి చూసి ఆశ్చర్యపోవడం! ఆధారాలు అడగకుండా విశ్వసించడం. లెక్కలు వేసుకోకుండా ప్రేమించడం. ఎటువంటి ప్రణాళికలు లేకుండా వర్తమానంలో గడపడం. జ్ఞాపకం చేసుకోకుండా క్షమించడం. ఏమీ ఆశించకుండా ఇవ్వడం.

ఈ జాబితాను జాగ్రత్తగా పరిశీలించండి. వసుధైవ కుటుంబకం మన నుండి కోరుకునేది ఖచ్చితంగా ఇదే కదా? తత్త్వము, క్రమశిక్షణ ద్వారా మనం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న వాటిలో పిల్లలు ఇప్పటికే జీవిస్తున్నారు.

ఆత్మ నివసించే ప్రదేశం హృదయం అనీ, పరతత్వాన్ని అన్వేషించే జీవి యొక్క సారం అదేననీ మాస్టర్లు మనకు గుర్తుచేస్తారు. ఈ స్థాయి మాత్రమే ముఖ్యమైనది. అంతేగాని మనం సాధించినది కాదు, మనం ఎంత ఆధ్యాత్మికంగా కనిపిస్తున్నామన్నది కాదు, మనం ఎన్ని సంవత్సరాలు ఈ మార్గంలో నడిచామన్నది కాదు. మన హృదయాలు ఎంత స్వచ్ఛంగా, సరళంగా, పసిపిల్లల్లా ఉన్నాయన్నదే ముఖ్యం.

## మనం తొలగించుకోవాల్సిన కఠినత్వం

జీవితం మనల్ని కఠినంగా చేస్తుంది. నిరాశలు హృదయం చుట్టూ ఘనీభవిస్తాయి. బాధ్యతలు ఒక కవచాన్ని సృష్టిస్తాయి. ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం చేసే సాధన కూడా ఆత్మసమర్పణకు బదులుగా పొందడం గురించే అయితే అది కఠినంగా మారిపోగలదు. క్రమంగా, ఏమాత్రం తెలియకుండానే, మనం లెక్కలు వేసుకోవడం

మొదలుపెడతాము. అర్థం చేసుకోని జీవిత భాగస్వామి. ఫోన్ చేయని పిల్లవాడు. తిరస్కరించిన తల్లిదండ్రులు. తోడివ్వని తోబుట్టువు. మన భావోద్వేగ ఖాతాలోని ప్రతీ పద్దూ, గోడలో పేర్చే ఒక ఇటుకవలే తయారై అది మనం బాగా ప్రేమించే వారి నుండి మనల్ని వేరు చేస్తుంది.

నలుగురితో కూడిన కుటుంబంలోనే ఈ గోడలను మనం కూల్చివేయలేకపోతే, దేశాల మధ్య, మతాల మధ్య, జాతుల మధ్య గోడలను కరిగించేయగలమన్న ఆశ మనకు ఎలా ఉంటుంది?

## 2026 యొక్క రహస్యం

2026 మనకు అందించే రహస్యం ఇది: ఆధ్యాత్మిక అనుభవాల వెంటబడడం లేదా ఆధ్యాత్మిక జ్ఞానం కూడబెట్టుకోవడం భగవంతుడిని చేరుకునే మార్గం కాదు. పసిపిల్లలలాగా మారడం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది. వాళ్ళు ఒక పువ్వును చూసి ఆశ్చర్యంతో తమ తలలను వంచగలుగుతారు. సిగ్గుపడకుండా ఏడవగలుగుతారు. కారణం లేకుండానే నవ్వగలుగుతారు. నిర్భయంగా ప్రేమించగలుగుతారు. లెక్కలు వేసుకోకుండా క్షమించగలుగుతారు.

మనల్ని భగవంతునితో కలిపే హృదయమే మనల్ని ఒకరితో మరొకరిని కలుపుతుంది. ఒకటి దైవానికి, ఒకటి మీ కుటుంబానికి అలా మీకు రెండు వేర్వేరు హృదయాలు అవసరం లేదు. ఉన్నది ఒకే హృదయం, అది కూడా పసిబిడ్డ హృదయం అయి ఉండాలి.



2026 మనకు అందించే రహస్యం ఇది: ఆధ్యాత్మిక అనుభవాల వెంటబడడం లేదా ఆధ్యాత్మిక జ్ఞానం కూడబెట్టుకోవడం భగవంతుడిని చేరుకునే మార్గం కాదు. పసిపిల్లలలాగా మారడం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది.

ప్రపంచం మిమ్మల్ని ఎదగమని, గంభీరంగా ఉండాలని, మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని, మీ ఆధ్యాత్మిక పురోగతిని గమనించుకుంటూ ఉండమని చెబుతుంది. అయితే మాస్టర్లు మాత్రం వేరేగా చెబుతున్నారు. "పసి పిల్లల్లా తయారవ్వండి" అంటున్నారు. "మూలానికి తిరిగి వెళ్లండి, జీవితం మిమ్మల్ని ఉత్తేజపరచనివ్వండి" అని అంటున్నారు. "అంతా హృదయంపైనే ఆధారపడి ఉంటుంది" అని అంటున్నారు."

## ఈ సంవత్సరానికి ఒక అభ్యాసం

మీ స్వంత ఇంటిలోనే మీలోని పసి పిల్లల స్వభావాన్ని తిరిగి తెచ్చుకోవడం ద్వారా ఈ సంవత్సరాన్ని ప్రారంభించండి. మీరు ధ్యానం చేయడానికి కూర్చున్నప్పుడు, ఎటువంటి లెక్కలు లేదా ప్రణాళికలు లేకుండా, తల్లిదండ్రుల వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్లే పిల్లవాడిలా ఖాళీ చేతులతో, తెరచిన హృదయంతో రండి. మీరు ధ్యానం నుండి లేచినప్పుడు, అదే హృదయాన్ని ఉదయపు అల్పాహారం చేసే టేబుల్ వద్దకు, మీ జీవిత భాగస్వామి వద్దకు, మీ పిల్లల వద్దకు, మీ తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లండి.

ఎవరు ఏమి అన్నారనేది గుర్తు చేసుకోవద్దు. గతం తాలూకు బాధలకు సంబంధించిన ఖాతాపద్దులను నిర్వహించవద్దు. ఇతరులు మీ అంచనాలను అందుకోవడం ద్వారా, మీ ప్రేమను సంపాదించుకోవాలని కోరుకోకండి.

మీరు ఇతరులకు సేవ చేసేటప్పుడు, పిల్లలు వాళ్ళ బొమ్మలను పంచుకున్నట్లు, కేవలం పంచుకోవడంలోని ఆనందం కోసమే సేవ చేయండి. గొప్పతనం లేదా గుర్తింపు కోసం సేవ చేయకండి: సంబంధాలు క్లిష్టతరంగా మారినప్పుడు, ఒక చిన్న పిల్లవాడు నమ్మినట్లుగా నమ్మండి. అవతలి వ్యక్తి దానికి అర్హుడని మీ వద్ద ఆధారం ఉన్నందుకు కాదు, నమ్మకం అనేది మీ స్వభావం కాబట్టి, అనుమానానికి మీ హృదయంలో స్థానం లేదు కాబట్టి నమ్మండి.

## పరివర్తనా తరంగం

మనం దీన్ని కనుక చేయగలిగితే అసాధారణమైనదేదో జరుగుతుంది. మనముండే గదిలో మొదలైన *వసుధైవ కుటుంబకం* బయటకు ప్రసరిస్తుంది. గణాంక పత్రాలు

ఉపయోగించని కుటుంబం, గణాంక పత్రాలు ఉపయోగించని సంఘంగా మారుతుంది. నిబంధనలు లేని ప్రేమను పంచే సమాజమే, నిస్వార్థంగా ప్రేమించే దేశానికి పునాది అవుతుంది. నిజంగా ఒకే కుటుంబంగా తయారైన దేశము, చివరకు యథార్థంగా, ఒకే కుటుంబంగా తయారవడానికి ప్రపంచాన్ని ఆహ్వానించగలదు కూడా.

పరివర్తన అనేది ఎక్కడో ఒకదగ్గర ప్రారంభం కావాలి. దాన్ని మీ హృదయంలోనే ప్రారంభమవనివ్వండి. దాన్ని మీ ఇంటిలోనే ప్రారంభమవనివ్వండి. దాన్ని ఈ సంవత్సరమే ప్రారంభమవనివ్వండి.

## ఈ సందేశానికి ప్రేరణనిచ్చిన విస్పర్

బ్రైటర్ వరల్డ్ నుండి వచ్చిన బాబూజీ సందేశాలలో ఈ ఆలోచనలను ప్రేరేపించిన సందేశాల్లో ఒకదానిని చూద్దాం.

సోమవారం, అక్టోబర్ 18, 2004, ఉదయం 10:00 గం

*"మీకు హాని కలగకుండా కాపాడుతున్న ఈ అమాయకత్వపు హృదయాన్ని కాపాడుకోండి. మన సోదరులందరికీ మేము చెప్పగలిగేది ఇదే: ఈ హృదయంలోనే ఆత్మ జీవిస్తుంది, పరమార్థం కోసం జీవి చేసే తీవ్రమైన అన్వేషణా సారం ఇదే. ఈ స్థితిపైనే అంతా ఆధారపడి ఉంది. చిన్న పిల్లల వలే ఉండండి. జీవితం మిమ్మల్ని కఠినంగా చేసి మూలం నుండి దూరంగా నెట్టివేసి ఉండినట్లయితే, ఇది మాత్రమే తిరిగి మీకు జీవం పోస్తుంది. నిజంగా ముఖ్యమైన వాటిపై దృష్టి పెట్టడంలో మీకు సహాయపడటమే మీ ఆధ్యాత్మిక ప్రయాణం యొక్క లక్ష్యం.*

*"మీ అంతరంగంలో ఈ అవసరాన్ని మీరు అనుభూతి చెందుతారు. మీ భౌతిక జీవితం మిమ్మల్ని సంతోషపరుస్తుంది, కానీ అది మిమ్మల్ని శూన్యంగా, ఏదో పోగొట్టుకున్నట్లు భావించేలా వదలి వేయగలదు కూడా. కానీ నిరంతరం చేసే సాధన, దైవంతో ఐక్యమవ్వాలనే ఈ బలమైన కోరికను మరింత ఎక్కువగా పైకి*

*తీసుకొస్తుంది. ఒక సుదీర్ఘ అన్వేషణకు ఇది ముగింపు; సంచరించే కొద్దీ అన్వేషకునికి సత్యం సాక్షాత్కరిస్తుంది."*

*"ఈ క్షేత్రంలో ప్రతిదీ చాలా సులభం: మీరు చేయాల్సిందల్లా దానిని కోరుకోవడం, సరిగ్గా సాధన చేయడం, అలాగే మీ నిజమైన గమ్యానికి అడ్డుగా నిలిచి ఉండే సమస్యలతో నిండిన నకిలీ జీవితంలో, మీ హక్కులను కోల్పోయినప్పుడు మీరు కోల్పోయిన విజ్ఞతను గుర్తుతెచ్చుకోండి."*

— బాబూజీ

## మనం మర్చిపోయిన సరళత

బాబూజీ అంతా చాలా తేలిక అని అంటున్నారు. కోరుకోవడం, సరిగ్గా సాధన చేయడం, మనం కోల్పోయిన విజ్ఞతను తిరిగి పొందడం – మనకు అవసరమైనదంతా ఇదే. ఆ విజ్ఞత ఏమిటంటే నిస్వార్థంగా ప్రేమించడం, గుర్తుపెట్టుకోకుండా క్షమించడం, ప్రతిఫలం ఆశించకుండా ఇవ్వడం చేసే ఒక పసి పిల్లవాని విజ్ఞతే. ఆ వివేకమే వసుధైవ కుటుంబకాన్ని సుసాధ్యం చేస్తుంది. ఆ వివేకం మనం ఏ హృదయంతో జన్మించామో అందులోనే నివసిస్తుంది, ఇప్పుడు తిరిగి పొందేందుకు దాన్ని మనం ఎంచుకోవచ్చు.

మిమ్మల్ని మీరు మళ్లీ సరళంగా మార్చుకునే సంవత్సరంగా 2026 ని ఉండనివ్వండి. మీరు హాయిగా నవ్వండి, స్వేచ్ఛగా ఏడ్వండి, విశాలంగా ప్రేమించండి, లోతుగా విశ్వసించండి. బహుశా దశాబ్దాలుగా మీరు ఎక్కువగా ప్రేమించిన వారిపై మీరు ఉంచి పెట్టుకున్న గణాంక పత్రాలను ఆహుతి చేసే సంవత్సరం ఇదే. ఇకపై దేన్నైనా పొందడం గురించి కాకుండా, మీలో ఎల్లప్పుడూ ఉంటూ మిమ్మల్ని ఎన్నడూ విడిచిపెట్టని దివ్య శిశువుని, గుర్తించబడటానికి, గౌరవించబడటానికి, జీవించడానికి మాత్రమే నిరీక్షిస్తూ ఉన్న ఆ దివ్య శిశువుని బహిర్గతం చేసే విధంగా మీ సాధన ఉండేలా ఈ సంవత్సరాన్ని ఉండనివ్వండి.



మిమ్మల్ని మీరు మళ్లీ సరళంగా మార్చుకునే సంవత్సరంగా 2026 ని ఉండనివ్వండి. మీరు హాయిగా నవ్వండి, స్వేచ్ఛగా ఏడ్వండి, విశాలంగా ప్రేమించండి, లోతుగా విశ్వసించండి. బహుశా దశాబ్దాలుగా మీరు ఎక్కువగా ప్రేమించిన వారిపై మీరు ఉంచి పెట్టుకున్న గణాంక పత్రాలను ఆహుతి చేసే సంవత్సరం ఇదే. ఇకపై దేన్నైనా పొందడం గురించి కాకుండా, మీలో ఎల్లప్పుడూ  ఉంటూ మిమ్మల్ని ఎన్నడూ విడిచిపెట్టని దివ్య శిశువుని, గుర్తించబడటానికి, గౌరవించబడటానికి, జీవించడానికి మాత్రమే నిరీక్షిస్తూ ఉన్న ఆ దివ్య శిశువుని బహిర్గతం చేసే విధంగా మీ సాధన ఉండేలా ఈ సంవత్సరాన్ని ఉండనివ్వండి.

## ఒకే లక్ష్యం, ఒకే హృదయం

మీరు అన్వేషించే ఆ ఐక్యత, మీరు ప్రార్థించే ఆ లయావస్థ, మీరు ఆచరించే ఆ పరమార్థం: అన్నీ ఒక పిల్లవాని హృదయంలో దాగి ఉన్నాయి. అలాగే వసుధైవ కుటుంబకం కూడా. ఇవి రెండూ వేర్వేరు లక్ష్యాలు కావు. అవి ఒకటే. దివ్యత్వంతో ఐక్యమయ్యే హృదయం కుటుంబంతో కూడా ఐక్యమవగలదు. భగవంతుని వద్ద ఎటువంటి ఖాతాపద్దులు ఉంచిపెట్టని హృదయం, జీవిత భాగస్వామి, బిడ్డలు, తల్లిదండ్రులు లేదా తోబుట్టువుల వద్ద కూడా ఏ ఖాతాలనూ ఉంచదు.

ఆ పసిపిల్లవాడు మీరే. ఎప్పుడూ అలాగే ఉన్నారు. ఎల్లప్పుడూ అలాగే ఉంటారు కూడా.

## 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు!


ప్రియతములారా! ఎక్కడ గందరగోళం ఉంటుందో, అక్కడ మనం అమాయకుల్లా మారిపోదాం.

उलझनों में खोया जहाँ है, मासूम सा हो जा तू
रूह का तख़्त यही दिल है जानम, सादगी में खो जा तू

*గందరగోళంగా ఉన్నప్పుడు, నీవు అమాయకునిగా మారిపో ప్రియతమా,*
*ఈ హృదయమే పరమాత్మకు సింహాసనం; ఆ సరళత్వంలో నిన్ను నువ్వు మరచిపో*

*2026 జనవరి 1వ తేదీ నూతన సంవత్సర సందర్భంలో ఇచ్చిన సందేశం*

## దాజీతో మాస్టర్ క్లాసులు



హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానాన్ని మీరెప్పుడైనా ప్రారంభించవచ్చు. మూడు భాగాల మాస్టర్ క్లాసుల కోసం దాజీతో కలవండి. వాటిలో వారు హార్ట్‌ఫుల్‌నెస్ వే యొక్క ప్రయోజనాలను చెబుతారు. మీ దైనందిన జీవితానికి హార్ట్‌ఫుల్‌నెస్ రిలాక్సేషన్, ధ్యానం, నిర్మలీకరణ, ప్రార్థనలను ఎలా జోడించవచ్చో వారు వివరిస్తారు. మాస్టర్ క్లాసులన్నీ ఉచితమే.

https://heartfulness.org/global/masterclass/

## హార్ట్‌ఫుల్‌నెస్ సాధనా పద్ధతులు

హార్ట్‌ఫుల్‌నెస్ సాధనా పద్ధతులను కనుగొనండి. రిలాక్స్ అవడం,ధ్యానం చేయడం, నిర్మలీకరణ చేయడం, ప్రార్థన చేయడం నేర్చుకోండి.

https://heartfulness.org/in-en/heartfulness-practices/

heartfulness
purity weaves destiny

